


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 506 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 27-ఫిబ్రవరి 2025 పేజీలు : 16 వెల రూ.6/

# శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

వేములవాడ : దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్న మహా శివరాత్రి మహోత్సవ వేడుకల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ బుధవారం పాల్గొన్నారు. కేంద్ర మంత్రి ఆలయ ఆవరణలోకి రాగానే ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.



# సీఎంకు పెద్ద లిస్ట్ ఇచ్చిన పీఎం.. అందులో ఏముందంటే..

హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా.. చేపట్టిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహాయం, నిధులు త్వరితగతిన సాధించడమే లక్ష్యంగా ఇవాళ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన జరిగింది. ప్రధాని మోడీని కలిసిన రేవంత్ 5 కీలక ప్రాజెక్టులపై ప్రధానితో కూలంకషంగా చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌పై ప్రధాని మోడీతో చర్చించారు.





# హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుతాం

హైదరాబాద్: హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇవాళ(బుధవారం) బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ఇప్పుడున్న విద్యా వ్యవస్థలోని లోపాల వల్ల పట్టాతో బయటకు వచ్చే విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా నైపుణ్యం ఉండటం లేదన్నారు. ఈ గ్యాప్‌ను ఫిల్ చేయడమే మా లక్ష్యమని చెప్పారు. అందుకే పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.




హైదరాబాద్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ (%వశ్రీఖఅస్త్రుఖఖు%)లో శివరాత్రి వేడుకలు (%జవశ్రీవఎతీఫ్‌ఱశీఅం%) వైభవంగా జరుగుతున్నాయి. కోరిన కోర్కెలు తీర్చుతూ.. భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహాశివుడిని హర హర మహాదేవ.. అంటూ నీలకంఠ స్వామిని భక్తిప్రపత్తులతో కొలిచేందుకు చిన్నా, పెద్ద అందరూ బుధవారం తెల్లవారుజామున స్నానాలు చేసి ఆదిదంపతులను దర్శించుకునేందుకు శివాలయాలకు క్యూ కట్టారు. నగరంలోని ఆలయాలను విద్యుద్దీపాల అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. జాగరణ ఉండే భక్తుల కోసం పలు ఆలయాల్లో ఎల్ఈటీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తలను నిర్వహిస్తున్నారు.


రాజన్న సిరిసిల్ల: శివనామ స్మరణతో రాజన్న క్షేత్రం మారు మోగుతోంది. ఓం నమశ్శివాయతో దక్షిణ కాశీ వేములవాడ మారుమొగుతోంది. సుమారు మూడు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని.. ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు తెలిపారు.

# త్వరలో లైఫ్ సైన్సెస్ పాలసీ

**-మంత్రి శ్రీధర్‌బాబు**

లైఫ్ సైన్సెస్ పాలసీపై త్వరలోనే క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని, దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. హెచ్ఐసీసీ బయో ఏషియా 2025 సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు బీడియాతో మాట్లాడారు. ఈ యూనివర్సిటీని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు.





# సినీ నటుడు పోసాని అరెస్ట్ !

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలిలోని మైహోం భుజ అపార్ట్‌మెంట్స్ లో ఉంటున్న పోసానిని ఏపీ రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోసానిని హైదరాబాద్ నుంచి అనంతపురం తరలించనున్నారు పోలీసులు.

# హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుతాం

హైదరాబాద్: హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో 22వ ఎడిషన్ బయో ఆసియా–2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇవాళ(బుధవారం) బయో ఏషియా–2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు.“ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ –25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళు న్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు ‘ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ నుంచి 2014 తర్వాత ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో



25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం ‘బల్క్ డ్రగ్ క్యాపిటల్’, ‘వ్యాక్సిన్ క్యాపిటల్’గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ– హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ ‘వసుదైవ కుటుంబకం’ భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోంది” అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.“భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేందుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ‘మెడ్‌టెక్ మిత్ర’ వంటి వేదికలు.. ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భాగస్వామ్యపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నొవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి. మనమంతా కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుదాం” అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# సీఎంకు పెద్ద లిస్ట్ ఇచ్చిన పీఎం.. అందులో ఏముందంటే..

హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా.. చేపట్టిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహాయం, నిధులు త్వరితగతిన సాధించడమే లక్ష్యంగా ఇవాళ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన జరిగింది. ప్రధాని మోడీని కలిసిన రేవంత్ 5 కీలక ప్రాజెక్టులపై ప్రధానితో కూలంకషంగా చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌పై ప్రధాని మోడీతో చర్చించారు. అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుపై తెలంగాణ బీజెపి నేతల్లో భిన్నాభిప్రాయాలు ఉన్న సంగతి తెలిసిందే. రేవంత్ మాత్రం మోడీ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగా ఉన్నారని, త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని కూడా అభిప్రాయపడ్డారని సీఎం రేవంత్ చెప్పడం ఇప్పుడు తెలంగాణ బీజేపి నేతలని ఇరుకున పెట్టినట్లు అయింది.హస్తిన పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని సీఎం కోరారు. తెలంగాణకు చెందిన 5 కీలక అంశాలు, ప్రాజెక్టులపై ప్రధాని మోడీ, సీఎం రేవంత్ ల మధ్య ఈ చర్చ జరిగింది. అందులో ఒకటి తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.24,000 కోట్ల వ్యయమయ్యే హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2 ప్రాజెక్టు కాగా, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌లు చర్చలో ఇతర ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయాలని, మూసి పునర్జీవ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని, రీజినల్ రింగ్ రైల్, డ్రైపోర్టు మంజూరు చేయండని, సెమీ కండక్టర్ మిషన్ కు అనుమతించాలని కోరారు. ఈ అంశాలపై ప్రధానంగా ప్రధానితో చర్చించిన రేవంత్ రెడ్డి.. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేస్తే బాగుంటుందని మోడీ అభిప్రాయపడినట్లు చెప్పారు. మోదీ ఈ ప్రాజెక్టు విషయంలో సానుకూలంగా ఉన్నారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు బీజేపీ తెలంగాణ నేతల్ని ఇరుకున పెట్టేస్తున్నాయి.

## నిధులు సాధించాల్సిన బాధ్యత వారిదే.. సీఎం..

ఒకవైపు బీఆర్ఎస్ నేతలు పూర్తిగా మూసి ప్రాజెక్టుని వ్యతిరేకిస్తుంటే.. మరోవైపు తెలంగాణ బీజేపి కీలక నేతలు సైతం బీఆర్ఎస్ తో గొంతు కలిపి మాట్లాడుతున్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మూసి పునర్జీవ ప్రాజెక్టుకు విరుద్ధంగా.. మూసి పరివాహక ప్రాంతంలో బస్తీ నిద్ర కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు పెద్ద స్కాం అనేసారు. ఈ ప్రాజెక్టును రేవంత్



సర్కార్ ఏటీఎంగా మార్చుకుందని కూడా విమర్శించారు. తెలంగాణ బీజేపి నేతల స్టాండ్ ఇలా ఉంటే.. అందుకు విరుద్ధంగా ప్రధాని మోడీని తాను ఒప్పించినట్లుగా రేవంత్ వ్యాఖ్యానించడం సంచలనంగా మారుతుంది. సాక్షాత్తు ప్రధాని మోడీనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు కనుక.. ఇక విమర్శలు చేయడం మాని మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుతో సహా.. ఈ 5 కీలక ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు సాధించాల్సిన బాధ్యత.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌దే అంటూ రేవంత్ సవాల్ విసిరారు.మరో వైపు.. ప్రధాని మోడీని కలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టులతో చేసిన చిట్‌చాట్ సంచలనంగా మారుతుంది. ఈ చిట్ చాట్ లో కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. దుబాయ్‌లో మృతిచెందిన సినీ నిర్మాత కేదార్..కేటీఆర్‌కు సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి అన్నారు రేవంత్ రెడ్డి. కాళేశ్వరంపై న్యాయస్థానంలో పోరాడుతున్న రామలింగమూర్తి, కాళేశ్వరం కేసు వాదించిన న్యాయవాది సంజీవరెడ్డి, ఇప్పుడు కేటీఆర్ బిజినెస్ పార్ట్‌నర్ కేదార్.. ఈ ముగ్గురివీ అనుమానాస్పద మరణాలే అన్నారు రేవంత్ రెడ్డి. కేదార్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అత్యంత సన్నిహితులనీ, %బాాదీజ% టన్నెల్ ఘటనకు బీఆర్ఎస్ వైఫల్యమే కారణమనీ ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యంతోనే ప్రమాదం చోటు చేసుకుందన్నారు. కాళేశ్వరం వలె %బాాదీజ%లో లక్షల కోట్లు రావని నిర్లక్ష్యం చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణల కేసుల్లో ఈడీ దర్యాప్తు జరగాలనీ, కానీ ఈడీ ఎందుకు వెనకడుగు వేస్తోంది అని ప్రశ్నించారు.

# తెలంగాణలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు..

హైదరాబాద్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ (%వశ్రీఖఅస్త్రఖఅఖ%)లో శివరాత్రి వేడుకలు (%జవశ్రీవఎతీఞఅశీఅం%) వైభవంగా జరుగుతున్నాయి. కోరిన కోర్కెలు తీర్చుతూ.. భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహాశివుడిని హర హర మహాదేవ.. అంటూ నీలకంఠ స్వామిని భక్తిప్రపత్తులతో కొలిచేందుకు చిన్నా, పెద్ద అందరూ బుధవారం తెల్లవారుజామున స్నానాలు చేసి ఆదిదంపతులను దర్శించుకునేందుకు శివాలయాలకు క్యూ కట్టారు. నగరంలోని ఆలయాలను విద్యుద్దీపాల అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. జాగరణ ఉండే భక్తుల కోసం పలు ఆలయాల్లో ఎల్ఈటీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తలను నిర్వహిస్తున్నారు.

రాజన్న సిరిసిల్ల: శివనామ స్మరణతో రాజన్న క్షేత్రం మారు మోగుతోంది. ఓం నమశ్శివాయతో దక్షిణ కాశీ వేములవాడ మారుమొగుతోంది. సుమారు మూడు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని.. ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు తెలిపారు. స్వామి వారి దర్శనానికి ఐదు గంటల సమయం పడుతోంది.

మంచిర్యాల: జిల్లా కేంద్రంతో పాటు గూడెం, లక్షెట్టి పేట, చెన్నూరు గోదావరి నది తీరాల్లో భక్తుల పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. వేలాల మల్లిఖార్జున స్వామి ఆలయం, కత్తరశాల మల్లన్న, బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.నిర్మల్ జిల్లా: బాసరలో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. గోదావరి నది తీరంలో భక్తుల పుణ్య స్నానాలు చేస్తున్నారు. సోన్, ఖానాపూర్ గోదావరి నది తీరాల్లో భక్తుల రద్దీ నెలకొంది. జిల్లా కేంద్రంలోని శివాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. కదిలి పాప హరేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. బుధవారం తెల్లవారుజామునుంచే భక్తులు క్యూ లైన్లలోనిలుచున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.కొమురం భీం జిల్లా: ఈజ్‌గాం శివ మల్లన్న, వాంకిడి శివ కేశవ ఆలయాల్లో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు జరుగుతున్నాయి. జాతరలకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. అలాగే ఆదిలాబాద్, పెన్ గంగా నదిలో భక్తులు పుణ్య స్నానాలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని శివాలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.ఖమ్మం జిల్లా: మహా




శివరాత్రి సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఆలయాలు శివనామ స్మరణతో మారుమోగుతున్నాయి. కూసుమంచి గణపేశ్వరాలయం, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర ఆలయం, పెనుబల్లి మండలం నీలాద్రీశ్వరస్వామి ఆలయం, మధిర మృత్యుంజయేశ్వరస్వామి ఆలయం, స్నానాల లక్ష్మీ పురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయాలలో మహా శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహా శివుని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లా: ఝురాసంగంలోని కేతకి సంగమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



వేములవాడ : దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్న మహా శివరాత్రి మహోత్సవ వేడుకల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ బుధవారం పాల్గొన్నారు. కేంద్ర మంత్రి ఆలయ ఆవరణలోకి రాగానే ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో కొలువుదీరిన శ్రీ స్వామివారలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అంతకుముందు వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామివార్లకు శేష వస్త్రాలను సమర్పించారు. దర్శనానంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఆలయ అర్చక బృందం ఆశీర్వచనం గావించి స్వామివారి చిత్రపటం, మహా ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. భారతదేశ ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు .ఆయన వెంట ఆయన వెంట భాజపా నాయకులు ప్రతాపరామకృష్ణ, గోపి, బండ మల్లేశం ,గోపు బాలరాజు, రాపల్లి శ్రీధర్ ,అల్లాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు పోసాని అరెస్ట్ !

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలిలోని మైహోం భుజ అపార్ట్‌మెంట్స్ లో ఉంటున్న పోసానిని ఏపీ రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోసానిని హైదరాబాద్ నుంచి అనంతపురం తరలించనున్నారు పోలీసులు.

## త్వరలో లైఫ్ సైన్సెస్ పాలసీ : మంత్రి శ్రీధర్‌బాబు

లైఫ్ సైన్సెస్ పాలసీపై త్వరలోనే క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని, దేశంలోనే



తొలిసారిగా తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. హెచ్ఐసీసీ బయో ఏషియా 2025 సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు బీడియాతో మాట్లాడారు.ఈ యూనివర్సిటీని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న విద్యా వ్యవస్థలోని లోపాల వల్ల పట్టాతో బయటకు వచ్చే విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా నైపుణ్యం ఉండటం లేదన్నారు.ఈ గ్యాప్‌ను ఫిల్ చేయడమే మా లక్ష్యమని చెప్పారు. అందుకే పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఫార్మా రంగంలో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు.కాలుష్యం లేకుండా వీటిని టైర్ 2, టైర్ 2 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. వికారాబాద్, జహీరాబాద్‌లో ఇప్పటికే స్థలాలను గుర్తించినట్లు వెల్లడించారు.లగచర్లలో ఫార్మా పరిశ్రమల కాకుండా పర్యవరణహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. మా ప్రభుత్వం ప్రజలు తెలిపే నిరసన, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని%ా% అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు.తెలంగాణలో యూఎస్ దిగ్గజ కంపెని ఆమ్జెన్, మరికొన్ని దిగ్గజ సంస్థలు రూ.5వేల కోట్లు– పెట్టు–బడి పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు.


## యువకుడిని దారుణ హత్య చేసిన స్నేహితులు




అల్లాపూర్: భాను ప్రకాష్ అనే యువకుడిని సోమవారం అర్ధరాత్రి స్నేహితులే దారుణంగా హత్య చేసిన సంఘటన అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తాగిన మైకంలో స్నేహితుల మధ్య మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో ఆగ్రహించిన కొందరు యువకులు భాను ప్రకాష్‌పై విచక్షణారహితంగా కత్తులతో, రాళ్లతో, మద్యం బాటిళ్ల తో తలపై అతికిరాతంగా దాడి చేసి హతమార్చారు. సమాచారం అందుకున్న అల్లాపూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పాత కక్షల కారణంగానే భాను ప్రకాష్ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భాను ప్రకాష్ అనే యువకుడిని సోమవారం అర్ధరాత్రి స్నేహితులే దారుణంగా హత్య చేసిన సంఘటన అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.తాగిన మైకంలో స్నేహితుల మధ్య మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో ఆగ్రహించిన కొందరు యువకులు భాను ప్రకాష్‌పై విచక్షణారహితంగా కత్తులతో, రాళ్లతో, మద్యం బాటిళ్ల తో తలపై అతికిరాతంగా దాడి చేసి హతమార్చారు. సమాచారం అందుకున్న అల్లాపూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పాత కక్షల కారణంగానే భాను ప్రకాష్ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పిల్లలమర్రి శివాలయాలు కాకతీయుల వైభవానికి చిహ్నాలు





**-అందమైన రాతి శిల్పకళతో అలరారుతున్న దేవాలయాలు**
**-ఏటేటా పెరుగుతున్న భక్తులు**
**-శివపార్వతుల కళ్యాణానికి సర్వం సిద్ధం**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

పిల్లలమర్రి శివాలయాలు కాకతీయుల వైభవానికి చిహ్నాలుగా నిలుస్తున్నాయి. నాటి రాజుల అభిరుచి, భక్తి పరవశ్యానికి తగినట్లు పెద్దపెద్ద బండరాల్లతో, నల్లని రాయిపై అందమైన శిల్పాలను చెక్కి అందంగా దేవాలయాలను నిర్మించారు. అప్పటి నుంచి భక్తుల కోరికలను తీరుస్తూ శివాలయాలు శోభాయమానంగా వెలుగొందుతున్నాయి. మహా శివరాత్రి సందర్భంగా జరిగే అభిషేకాలు, ప్రత్యేక పూజలతో పాటు రాత్రి జరిగే శివపార్వతుల కళ్యాణానికి సర్వం సిద్ధం చేశారు.బి

### పురాణ గాథ

దేవాలయాల నిర్మాణాలపై ఓ పురాణ గాథ ప్రాచుర్యంలో ఉంది . 12వ శతాబ్ధంలో కాకతీయుల రాజుల ఏలుబడిలో ఆమనగల్ ప్రాంతాన్ని బేతిరెడ్డి అనే సామంత రాజు పరిపాలన సాగిస్తుండేవారు. ఒక రోజు ఆ రాజు వేటకు వెళ్లి అడవిలో ఉన్న పెద్ద మర్రి వట వృక్షం కింద సేద తీరి ఉండగా చెట్టు- మీద 'రెండు రామచిలుకలు కొద్ది సేపటిలో పెద్ద గాలి వాన వచ్చి మర్రి చెట్టు- కూకటి వేళ్లతో కూలిపోవునని, చెట్టు- కింద ఏడు కొప్పెర్ల నిధి దొరుకునని సంభాషించుకున్నాయి" ఆ సంభాషణ విని అర్థమైన ఎరుకలి వాడు పక్కున నవ్వాడు. ఇదంతా గమనిస్తున్న రాజు ఎరుకల వాడిని ఎందుకు నవ్వావని ప్రశ్నించగా చెప్పబోతున్న సందర్భంలో ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని చెప్పినచో తల పగిలి చస్తావని శపించి రామచిలుకలు ఎగిరి పోయాయి. రాజు ఎరుకల వాడిని గద్దించి చెప్పక పోతే తల తీస్తానని బెదిరించాడు. అప్పుడు ఆ ఎరుకలి వాడు చెప్పినా.. చెప్పక పోయినా.. చావు తప్పదని గ్రహించి రాజును తన పేరుమీద ఓ గ్రామాన్ని నిర్మించాలని కోరి ఆ పక్షుల సంభాషణను రాజుకు చెప్పాడు. వెంటనే ఎరుకలి వాడు పక్షులు శపించిన విధంగా తల పగిలి చనిపోయాడు. వెంటనే పరిస్థితిని అంచనా వేసి రాజు అక్కడ నుంచి విశ్రమించాడు. గాలి వానకు మర్రి చెట్టు- కూలిపోయి ఏడు కొప్పెర్ల ధనం లభించడంతో దేవాలయాలు నిర్మించారనే కథ ప్రాచుర్యంలో ఉంది. ఎరుకలి వాని పేరు మీద నిర్మించి ఎరుక వరం(యర్కారం) పిల్లలమర్రి గ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది.

### దేవాలయాల నిర్మాణం

రెండవ ప్రోల రాజు కాకతీయ రాజ్యమును క్రీస్తుశకం 1110 నుంచి క్రీస్తు శకం 1158 వరకు పాలించాడు. ఆయన దగ్గర కామిరెడ్డి సైన్యాధిపతిగా పనిచేసేవాడు. ఆయనకు కాట్‌రెడ్డి, బేతిరెడ్డి మరియు నామిరెడ్డి ముగ్గురు సంతానం. బేతిరెడ్డి కాకతీయ రుద్ర రాజుకు సమకాలికుడై అనేక యుద్ధాలలో విజయం చేకూర్చారని ప్రసిద్ధి. క్రీస్తు శకం 1195లో త్రికుటాలయం, క్రీస్తుశకం 1202లో శ్రీ పార్వతీమహదేవ నామేశ్వర స్వామి ఆలయాలను నామిరెడ్డి తల్లి,తండ్రి, తన పేరున మరియు క్రీస్తు శకం 1208లో బేతిరెడ్డి ఆయన భార్య ఎరకసానమ్మ పేరుమీద ఎరకేశ్వర ఆలయంను నిర్మించినట్లు- శాసనాల ఆధారంగా తెలుస్తుంది.

### చేసినంత పనికి తగినంత మహదేవ

పిల్లలమర్రి శివాలయాల నిర్మాణంలో చేసినంత పనికి తగినంత మహదేవ అంటూ నిర్మాణం కోసం పనిచేసిన కూలీలు తమ యొక్క వేతనాన్ని పొందే వారని చరిత్రకారులు చెప్తున్నారు. దేవాలయ నిర్మాణానికి ఏడు కొప్పెర్ల ధనం సరిపోక మధ్యలో పనులు ఆగిపోవడంతో బేతిరెడ్డి రాజు పరమశివుని ప్రార్థించగా ఆకాశవాణిలో పరమశివుని వాణి వినిపించి పగిడి బెత్తాన్ని వరమిచ్చినట్లు చెబుతున్నారు. పనిచేసిన కూలీలు దేవాలయంలో ఇసుకకుప్పకు పగిడిబెత్తాన్ని తగిలించి చేసినంత పనికి తగినంత మహదేవ అని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తే వారి వేతనం లభించేదని ప్రతీతి.

### ముస్తాబైన పిల్లలమర్రి శివాలయాలు

ఈనెల 25 నుండి మార్చి 1 వరకు జరగనున్న మహాశివరాత్రి వేడుకలకు పిల్లలమర్రి శివాలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. అందమైన విద్యుత్ కాంతులతో చారిత్రక శివాలయాలు అందంగా ముస్తాబు చేశారు. వేలాదిగా తరలిరానున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే సంబంధిత అధికారులు పరిశీలించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేశారు. సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు దేవాలయాల సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

### కార్యక్రమాల వివరాలు

ఈనెల 25 సాయంత్రం 4 గంటలకు ఆలయ ప్రవేశం, గణపతి పూజ, స్వస్తివాచనం, రక్షాబంధనం, అంకురారోపణ, సకల దేవత ఆహ్వానం, కలశ స్థాపన, 26న తెల్లవారు జామునుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, మధ్యాహ్నం 1: 30 వరకు సామూహిక అభిషేకాలు, ధ్వజారోహణ, బసవ ముద్ద, జాగరణ, రాత్రి 12 గంటలకు స్వామివార్ల కళ్యాణ మహోత్సవం, 27న తెల్లవారుజామున 3 గంటలకు రథోత్సవం, రుద్ర హోమం, నవగ్రహ హోమం, 28న తెల్లవారుజామున 3 గంటలకు అగ్నిగుండాలు, ఉదయం ఏడు గంటలకు పూర్ణాహుతి, మార్చి 1న ఉదయం అభిషేకం, సాయంత్రం త్రిశూల స్నానం, స్వామివారి ఏకాంత సేవతో కార్యక్రమాలు ముగుస్తాయి

# ఆరోగ్యశ్రీతో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్యం

**-క్యాన్సర్ కు దేశంలోనే అత్యాధునిక చికిత్సతో రోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న హైదరాబాద్ యశోద ఆసుపత్రి**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట : అత్యాధునిక రేడియేషన్ అంకాలజీ విభాగంలో భారత దేశంలో కెల్లా మొట్టమొదటి సమర్థవంతమైన ఆధునిక చికిత్సతో క్యాన్సర్ రోగుల జీవితాల్లో వెలుగును నింపినట్లు హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్.నివాళిక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాజు హోటల్లో మలక్ పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలు క్రితం చికిత్స పొంది ఎంతో హాయిగా జీవిస్తున్న పాతరోగులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో క్యాన్సర్ వస్తే ఇక జీవితం ముగిసినట్లేనని అనుకునేవారని,అంతేకాకుండా చికిత్స కోసం అంత డబ్బు లేదని భయపడి ఆసుపత్రికి వచ్చేవారు కాదన్నారు.ఇప్పుడు నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీ తో అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని వాటి సహకారంతో సూర్యాపేట కేంద్రంగా కొంతమంది క్యాన్సర్ రోగులకు సమగ్రమైన రక్షణ అందించేందుకు వారి ప్రాణాలను కాపాడేందుకు కట్టుబడి చికిత్స అందించడంతో ఎంతో ఆరోగ్యంగా గత ఐదు సంవత్సరాలుగా జీవిస్తున్నారన్నారు. 2018 నుండి 2022 మధ్యకాలంలో ఈ ఐదుగురు మహిళలు వివిధ రకాల కారణాలతో ఆసుపత్రిలో జాయిన్ అయ్యారన్నారు. పరీక్షల అనంతరం రోగ నిర్ధారణ కావడంతో అత్యాధునిక చికిత్స అందించడంతో రోగం నుండి కోలుకొని వారి పనులు వారు చేసుకుంటున్నారని తెలిపారు. వారి జీవితాలను చూసినట్లయితే ఆసుపత్రి సామర్థ్యం, అంకిత భావం కనిపిస్తుందన్నారు.




అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు డబ్బు ఉన్న వారికే కాకుండా నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీతో అత్యాధునిక చికిత్స అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. దైనిక జీవితంలో మద్యం, జంక్ ఫుడ్, పొగ తీసుకోవడం,జీవనశైలిలో మార్పు తో శరీరంలో కలిగే మార్పులను వెంటనే గుర్తించి తొలిదశలోనే ఆసుపత్రికి రావాలన్నారు. సిటీ స్కాన్,ఎంఆర్ఐ స్కాన్, పిఈటి సిటీ స్కాన్, బయాప్సీ లాంటి విధానాల్లో సమగ్రంగా వాళ్లకు పరీక్షలు జరిపి పరిస్థితి అంచనా వేశాక,రోగం నిర్ధారణ అయ్యాక చికిత్స ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఐదు నుండి ఆరు వారాల అదునాతన రేడియేషన్ థెరఫీ,వారానికి ఒకసారి కీమోథెరపీ,మూడు వారాల బ్రాకి థెరఫీలతో కూడిన ప్రత్యేక చికిత్స అందజేస్తామన్నారు. కొద్దిరోజుల్లోనే రోగం నుండి బయటపడి మామూలు వ్యక్తులుగా జీవించవచ్చు అన్నారు. ఈరోజుల్లో జీవనశైలి మార్పులో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రతి మనిషి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తొలి దశల్లో ఆసుపత్రిలో జాయిన్ అయితే తొందరగా రోగం నుండి కోలుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర, పిఆర్ఓ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా





**-జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పహార వితరణ**
**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్**

అక్షర విజేత, తాండూరు

తాండూర్ నియోజకవర్గం ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ బుధవారం బీజేపీ చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థ సేవకుడు అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు, బందువులకు అల్పాహారం వితరణ చేశారు.ఈ సందర్భంగా యు.రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థ సేవకుడు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛత ట్రక్కులను ఏర్పాటు చేసి మూత్రశాలలు పరిశుభ్రం చేయిస్తున్నారని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్నారని. కోట్ పల్లి ప్రాజెక్టులో బోట్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. వారి కుటుంబం అంతా ప్రజా సేవలో ఉందని, అదే మార్గంలో ముందుకు సాగుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరింత ఉన్నతంగా ఎదగాలని, ఆరోగ్యంగా ఉండాలనని ఆకాంక్షించారు. అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం నర్సింలు, సీనీయర్ నాయకులు గాజుల శాంతుకుమార్, బాలి శివకుమార్, మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత, మోత్కుపల్లి చంద్రశేఖర్, పూజారి పాండు, మల్లేశ్ యాదవ్, మంతటి రాజు, దోమ కృష్ణ, చిత్ర ప్రకాష్, సంగమేశ్వర్, రాంచెందర్, ప్రభాకర్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గణపేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



అక్షర విజేత కూసుమంచి

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలకేంద్రంలోని శ్రీ గణపేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు...ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు , జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు, గ్రామస్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి లోని శ్రీ వైద్యనాథేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద పులిహోర,మజ్జీగ,మంచినీరు పంపిణీ..




అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా నేలకొండపల్లి మండల భక్త రామదాసు యూత్ ఆధ్వర్యంలో వైద్యనాథేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తులకి 250 కిలోల పులిహోర మజ్జిగ మంచినీరు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జెర్రిపోతుల అంజని,సోమన బోయిన సాయి నవీన్,చావా ప్రశాంత్,లక్కం శ్యామ్,కాసాని మహేష్,రాయపూడి రోహిత్, గొలుసు పవన్,ఎర్ర శివ,జెర్రిపోతుల బాబి,ఖమ్మం భరత్,మైస సైదులు,గుండా దిలీప్,చిన్ను సాయి,రఘు,వాసు,రాచకొండ అయ్యప్ప,సమీర్ కడియాల నరేష్,మదన్,యశ్వంత్,సతీష్,వినీత్ , హర్షవర్ధన్,తదితరులు పాల్గొన్నారు..



## మధిర సేవాసమితి నూతన కార్యవర్గం ఎన్నిక




అక్షర విజేత మధిర :

మధిర సేవాసమితి నూతన కమిటీ బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ప్రకటించడం జరిగింది. కమిటీ సభ్యుల పేర్లు వివరాలు.... అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ కోశాధికారి లింగంపల్లి అప్పారావు వైస్ ప్రెసిడెంట్లు చల్లా సత్యనారాయణ కష్టాల సతీష్ కార్యదర్శి వేముల నవీన్ కుమార్ జాయింట్ సెక్రటరీలు వందనపు శ్రీనివాసరావు సామినేని రామనాథం ఆర్గనైజింగ్ సెక్రటరీలు జంగా నరసింహారెడ్డి చెడే రామకోటేశ్వరరావు ప్రచార కార్యదర్శులు ఎస్కే ఖాదర్ బాణాల శంకరాచారి ఆడిట్ కమిటీ చైర్మన్ ఏలూరు దుర్గాప్రసాద్ పబ్లిక్ రిలేషన్ చైర్మన్ షేక్ జహంగిర్ కల్చరల్ యాక్టివిటీస్ చైర్మన్ పబ్బతి జగదీష్ ప్రోగ్రాం చైర్మన్ ఎస్కే సైదా ముఖ్య సలహాదారులు చలువాది కిష్టమూర్తి న్యాయ సలహాదారులు బసవరాజు వాసుదేవరావు మహిళా కార్యదర్శులు బాహటం వనజ వనపర్తి కళావతి గౌరవ సభ్యులు నకిరికంటి గోవిందు మొత్తం 21 మంది నూతన కమిటీ సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# మహా శివరాత్రి సందర్భంగా స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు పులిహోర, మజ్జిగ, స్వీటు ప్రసాద పంపిణీ...



- నేలకొండపల్లి మండల కేంద్రంలో వైద్యనాథ దేవాలయం నందు కందాళ ఉపేందర్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పులిహోర పంపిణీ కార్యక్రమం



**అక్షర విజేత నేలకొండపల్లి**

మహా శివరాత్రి సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని వైద్యనాథ దేవాలయం నందు విచ్చేసిన భక్తులకు కందాళ ఉపేందర్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పులిహోర, మజ్జిగ, స్వీటు ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నేలకొండపల్లి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ మాజీ శీలం వెంకటలక్ష్మి, టౌన్ సెక్రెటరీ గొలుసు రవి, మాజీ వార్డు నెంబర్ కొండ కనక ప్రసాద్, జోగువర్తి వీరభద్రయ్య, పాపినేని,వెంకటనారాయణ, నున్న అనిల్, కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం, పగిడికత్తుల శ్రీకాంత్, సోడిపొంగు ప్రశాంత్, పగిడికత్తుల సిద్దు, దాసరి ఉదయ్, పగిడిక్తుల రాంబాబు, నూకల చెన్నయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**అక్షర విజేత కూసుమంచి**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి వారిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే ఆలయాలకు మహర్దశ



వచ్చిందని అన్నారు.. గత టిఆర్ఎస్ పాలనలో పట్టించుకోక సరైన అభివృద్ధి జరగలేదని. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు చాలా నిధులు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు.. నాటి కాకతీయుల స్ఫూర్తితోనే నేడు దేవాలయాలకు రేవంత్ రెడ్డి పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.. తీర్థాల ఆలయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని నాగేశ్వరావు వెల్లడించారు..ఈ కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి,తనగంపాడు మాజీ సర్పంచ్ కేతినేని వేణు,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాణోతు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్



-పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన

-ఎన్నికలకు అంతా సిద్ధం

-కలెక్టర్ తేజస్ నంద్ పవార్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

నల్గొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సూర్యాపేట జిల్లా సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ బుధవారం సందర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి



తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఆర్టీసీ బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో 2664 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోనున్నారని, గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు పీ.ఓ, ఏపీ.ఓ, ఇద్దరు ఓపీఓలతో పాటు అదనపు సిబ్బందిని నియమించామని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తేజస్ సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి రాంబాబు , ఆర్డిఓ వేణుమాధవ్, పోలింగ్ సిబ్బంది, ఇతర అధికారులు ఉన్నారు.

## నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభం



**అక్షర విజేత చింతకాని :**

చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా.... ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గణపేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

- పాలాభిషేకం చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**అక్షర విజేత కూసుమంచి**

కూసుమంచి: కాకతీయుల కాలంలో నిర్మించిన కూసుమంచి లోని ప్రఖ్యాత గణపేశ్వరాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. గర్భగుడిలో శివలింగానికి పాలాభిషేకం చేశారు. ఉభయ ఖమ్మం జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని మనసారా ఆకాంక్షించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పవిత్ర శైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు మంకెన వాసు, బారి శ్రీనివాస్, బండారుపల్లి శ్రీను, చెన్ను వెంకటరమణ, పెంద్ర అంజయ్య, చిలక బత్తిని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సంగమేశ్వర ఆలయంలో అన్నదాన వితరణ కార్యక్రమం.

-విజయవంతం చేయవలసిందిగా కోరిన నాయిని రజిని సత్యనారాయణ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని శివ భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. నేడు అనగా 27 ఫిబ్రవరి 2025 ఉదయం 7 గంటలకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నాగన్ పల్లి రోడ్ (మొగుళ్లకుంట)లో శ్రీసంగమేశ్వర ఆలయంలో అన్నదాన వితరణ కార్యక్రమం బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ నాయిని రజిని సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పేరుపేరునా హాజరుకావాలని, స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం తీసుకొని దేవుని ఆశీస్సులు పొందాలని నాయిని రజనీ సత్యనారాయణ తెలిపారు.

# నాగమణి మృతదేహానికి తెదేపా నాయకుల ఘన నివాళి.



అక్షర విజేత బోనకల్ :

మండల కేంద్రంలో జనవరి 31 వ తేదీన జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన బోనకల్ గ్రామానికి చెందిన లింగం నాగమణి (55) చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి బుధవారం మృతి చెందింది. నాగమణి మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మృతదేహం పై పార్టీ పతకాన్ని కప్పి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ,మండల నాయకులు గంగుల శ్రీనివాస రావు,బండి రామారావు,రావుట్ల వెంకటాచారి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,టీఆరెఎస్ నాయకులు రెడ్డిబోయిన ఉద్దండు తదితరులు ఉన్నారు.

## చలో ఢిల్లీ సదస్సు ను జయప్రదం చేయండి.

## -సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్



అక్షర విజేత తిరుమలాయపాలెం

బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం లౌకికవాదం పై దాడిని, మతపరమైన విభజనను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని. సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కూసు అప్పారావు అన్నారు. బుధవారం ధమ్మాయిగూడెంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. కార్మిక వర్గం రైతుల ఐక్యత సామాజికంగా పీడిత దోపిడీకి గురవుతున్న ప్రజల కు స్వేచ్ఛను రక్షించడం మన బాధ్యత అని ఆయన అన్నారు. సంఘటిత, అసంఘటిత, కార్మికుల కోసం కాదని వ్యవసాయ కూలీలు భూమిలేని మరియు పేద రైతులు చిన్న సన్నగా రైతులు ఆశ వర్కర్స్, అంగన్వాడి, మధ్యాహ్న భోజన పథక కార్మికులకు కాదని అధిక సంఖ్యలో ఉన్న ఎస్టీ. ఎస్సీ. ఓబీసీ. ప్రజానీకం కాదని దిగజారిన రోజువారి ఆదాయంతో ఉన్న ధనికులు పేదల మధ్య సంపద అసమానతలు అనేది ఆర్ఎస్ఎస్- బిజెపి యొక్క సబ్- కా వికాస్ ఆర్థిక అభివృద్ధి నమూనా అని ఆయన అన్నారు. ఈనెల 28 న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని దేశంలోని సోదరీ సోదరుల మద్దతు సంఘీభావం కోసం అంతిమంగా తమ పరిస్థితులను మార్చుకునేందుకు ప్రజలు సమాయత్తమ అవుతారని ఆశిస్తూ ఆర్ఎస్ఎస్బి బిజెపిని ఓడించి నూతన ప్రజాస్వామ్య ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్ ) మాస్ లైన్ ( ప్రజాపంథా) జిల్లా నాయకులు రేపాకుల శివలింగం. (ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆరెంపుల వెంకన్న. మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు ( పి వై ఎల్ ) అధ్యక్షులు ఉన్న%శీ% నరేష్. మాస్ లైన్ నాయకులు పమ్మి జగదీష్. ఉన్నావ్ నాగేశ్వరరావు. పి డి ఎస్ యు పాలేరు నాయకుడు తిమ్మిడి రఘుబాబు. బండ్ల విజయ్. ఎస్ కే కైరన్ బి. నల్లగాటి వెంకన్న. పద్మ.తదితరులుపాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి శివాలయంలో మార్మోగిన శివ నామం:



అక్షర విజేత తిరుమలాయపాలెం

మహాశివరాత్రి సందర్భంగా మండల లోని ఇస్లావత్ తండాలో వేములవాడ రాజరాజేశ్వరి శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో వేములవాడ రాజరాజేశ్వరి శివాలయంలో విద్యుత్ కాంతులతో భక్తులకు శివాలయం దర్శనమిచ్చింది ఇస్లావత్ తండా గ్రామస్తులు శివాలయం దగ్గర ఏర్పాటుచేసిన నీటి కొలనులో భక్తులు భక్తిశ్రద్ధలతో స్నానము ఆచరించి అత్యంత భక్తి శ్రద్ధలతో శివుని దర్శించుకుని పవిత్ర మనసుతో తమ ముక్కుల్ని చెల్లించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి అని ఆ దేవుని దర్శించుకుని మొక్కులను చెల్లించుకుంటే ప్రతి ఒక్కరికి కోరిన మొక్కులు తీరుస్తాడని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇస్లావతండా శివనామ భక్తులు ఇస్లావత్ యుగంధర్ ఇస్లావత్ గడ్డం రవి, నగేష్,మంగీలాల్ మనకు దొబ్బులో సురేష్ అమ్మి,సిరా రవి, రాజు,లఘుపతి ప్రసాద్ సురేష్ భాష మోహన్ రవి బోజ్జా తదితరులు పాల్గొన్నారు

# పిల్లలమర్రి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాము







అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

శివరాత్రి పర్వదినాన పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై వుండాలని, కాకతీయుల కాలంలనాటి పురాతన శివాలయాలను మహా శివరాత్రి పర్వదినం రోజున సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా వుందని, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు మహా శివరాత్రి సందర్భంగా పిల్లలమర్రి గ్రామంలోని పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ ఎరకేశ్వర ఆలయం, మహదేవ నామేశ్వర ఆలయం, చెన్న కేశవ స్వామి ఆలయం, ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయాలను దర్శించి పూజలలో, అభిషేకం కార్యక్రమాలలో పటేల్ రమేష్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలను ఆ మహాదేవుడు చల్లగా చూడాలని అన్నారు. పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పర్యాటక శాఖ ద్వారా పిల్లలమర్రి గ్రామంలో పర్యాటక అభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. గ్రామంలో స్థల సేకరణ చేసిన తరువాత టూరిజం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. టూరిజం కార్పోరేషన్ ద్వారా ఇంకా రెండు కోట్ల రూపాయలు కేటాయించి పిల్లలమర్రి గ్రామాన్ని ఉత్తమ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి, కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని,జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, రమేష్ నాయుడు, ఫారూక్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, ,వల్దాసు దేవేందర్, బొలిశెట్టి మధు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్







అక్షర విజేత ఖమ్మం రూరల్ :.

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఇవాళ ప్రత్యేక పూజలు చేశారు, దేవాలయంలో ఘనంగాపూజలుకొనసాగుతున్నాయి.బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఇవాళ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పార్టీ నాయకులతో కలిసి దేవాలయానికి వచ్చిన ఇరువురికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, తీర్థాల గ్రామ మాజీ సర్పంచ్ బాలు నాయక్, ముత్యాల వెంకటప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మా కుమారీ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం





**-బ్రహ్మకుమారీ సేవ సమాజంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు**

**-అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

అక్షర విజేత, తాండూరు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తాండూరు పట్టణంలోని బ్రహ్మ కుమారీ ఆధ్యాత్మిక సేవ సమాజంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై సమాజం జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగిఉండాలన్నారు. శాంతి, ప్రేమ, పరమత సహనం, పరోపకారం వంటి సద్గుణాలను పెంపొందించుకోవాలన్నారు. ధర్మం, నీతి, శాంతి సద్గుణాల అభివృద్ధిలో బ్రహ్మ కుమారీ సమాజం చేస్తున్న సేవలు ప్రశంసనీయమననారు. ఇదే స్ఫూర్తితో అందరు. శివయ్య అనుగ్రహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, యువనాయకులు రొంపల్లి సంతోష్ కుమార్, బ్రహ్మకుమారీ సమాజం ప్రతినిధులు జగదేవి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# స్నానాల లక్ష్మీపురంలో డిప్యూటీ సీఎం భట్టి తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి





## -పల్లిపాడు, వైరా శైవ క్షేత్రాల వద్ద అన్నదానాలు ప్రారంభించిన ఎంపీ

**అక్షర విజేత వైరా:**

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, పల్లిపాడు గ్రామంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని స్నానాల లక్ష్మీపురం దేవాలయంవద్దఎంపీకలుసుకున్నారు. ఆ తర్వాత రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఉచిత అల్పాహార సెంటర్ ను ఎంపీ రఘురాం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండలాధ్యక్షులు వడ్డే నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, సీనియర్ నాయకులు రాంపుడి రోశయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బీడీకే.రత్నం, నాయకులు దొడ్డా పుల్లయ్య, దార్నా రాజశేఖర్, ఈవోలు హరిచంద్ర శేఖర్, ఆర్.శ్రీకాంత్,



ఆలయ చైర్మన్లు దొడ్డా ఉషారాణి పుల్లయ్య, తాటిపల్లి లలిత శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో శివనామ స్మరణతో మారు మ్రోగిన శైవ క్షేత్రాలు

**- భారీగా కదిలి వచ్చిన భక్తజనం**

**-పులకించిన వీర కాశీ పట్నం శివాలయం**



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

మండలంలోని సుబ్లేడ్ శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపని సోమయ్య ఆధ్వర్యంలో పూజారి రామకృష్ణ శాస్త్రి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు వచ్చి పరిముక్కలను చెల్లించుకున్నారు. ఘనంగా శివనామ ఉచ్చరణ కార్యక్రమం జరిగింది. శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు మండల పరిధిలోని పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయంలో అత్యంత అలంకరణ ప్రాయంగా విద్యుత్ కాంతులతో భక్తులకు శివాలయం దర్శనమిచ్చింది ఆలయ కమిటీ ఆలయ వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ పూజారులు మడికంటి వీరభద్ర స్వామి( గురుమాత ) మడి కంటి సుగుణ గురుస్వామి మడి కంటి శంకర్ ు- మడి కంటి నాగమణి ధర్మపత్నిచే భక్తిశ్రద్ధలతో శివాలయాలను అలంకరించారు. వేకువజామున భక్తులు కాశీ పట్టణ సమీపంలో ఉన్న ఆకేరు లో ఏటి స్నానం ఆచరించి అత్యంత భక్తిశ్రద్ధలతో శివుని దర్శించుకొని పవిత్ర మనసుతో తమ మొక్కులను చెల్లించుకున్నారు. పిండిప్రోలు వీర కాశీపట్నం చైర్మన్ మడి కంటి వీరభద్ర స్వామి శంకర్ స్వామి మాట్లాడుతూ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు శివరాత్రి అని ఆ దేవదేవుని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటే ప్రతి ఒక్కరికి కోరిన కోరికలు తీరుస్తాడని వారు తెలిపారు. వీర కాశీపట్నం శివాలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి ఎక్కువ జాము నుంచే శివ దర్శనానికి వచ్చి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పురోహితులు వేదమంత్రాలు మధ్య భక్తులకు అర్చనలు దీపారాధన అభిషేకాలను నిర్వహించారు. సాయంత్రం 6 గంటల సమయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు శివాలయంలో శివపార్వతుల కల్యాణ సందర్భంగా పీటల మీద మడికంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ దంపతులు పీటల మీద కూర్చొని కళ్యాణాన్ని దగ్గరుండి వేదమంత్రాల స్వామి వారి కల్యాణాన్ని అత్యంత అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వీర కాశీపట్నం పరిసర ప్రాంతాల భక్తులు శివాలయాన్ని దర్శించుకొని పునీతులయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ నీటీ పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం తో శ్రీరామ్ సాగర్ ఆయకట్టు కింద ఎండి పోయిన రైతులకు ఎకరాకు 30వేలు రూపాయలు ఇవ్వాలి





## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది డిమాండ్

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

పెన్ పహాడ్ మండలం శ్రీరామ్ సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న పెన్ పహాడ్ మండలం లోని పలు గ్రామాల రైతులు నీటి పారుదల శాఖ అధికారుల తప్పుడు సమాచారం వల్ల వేలాది ఎకరాల్లో వరి పంట నిలువునా ఎండి పోయిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు..బుధవారం నాడు పెన్ పహాడ్ మండలం లోని చిన్న గ్యార కుంట గిరిజన తండాల్లో ఎండిపోయిన వరిపోలాలను సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా ఏసంగి పంటకు నీరు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెలలోనే ప్రకటించడం వల్ల రైతులు ఎంతో ఆశతో ఎకరానికి 30 వేలు ఖర్చు చేసి నెల రోజుల పాటు కష్ట పడ్డారని తీరా వరి కంకులు పొట్టకొచ్చే సరికి వరి పోలాలు నిలువునా ఎండి పోతున్న పరిస్తితి చూసి దిక్కు తొసని స్థితితో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు...ఆత్మకూరు ఎస్ మండలం వద్ద మెయిన్ కాలువ దగ్గర అక్కడి రైతులు తూములు మూసి వేయడం వల్ల పెన్ పహాడ్ మునగాల మండలాలకు చెందిన రైతులకు నీరు రాకుండా పోయిందని ఈ ప్రాంత రైతులు రాత్రి పగలు కష్టపడి స్వంత ఖర్చులతో మరమ్మతులు చేసుకున్న కానీ నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు సరైన పర్వేక్షణ కట్టు దిట్టమైన భద్రత లోపం వల్ల దిగువన ఉన్న పెన్ పహాడ్ మునగాల మండలాలకు చెందిన రైతాంగం తీవ్రంగా నష్ట పోయారని నెమ్మాది అన్నారు... జిల్లాకు చెందిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నప్పట్టికి హుజూర్ నగర్ నియోజక వర్గం మీద ఉన్న దృష్టి జిల్లా మొత్తం మీద లేక పోవడం వల్ల వేల ఎకరాల వరి పంట నిలువునా ఎండి పోయిందని దీనికి నీటి పారుదల శాఖ అధికారులు, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నే బాధ్యత వహించి రైతులను ఆదుకోవాలని నెమ్మాది డిమాండ్ చేశారు... ఇప్పటికే పెన్ పహాడ్ మండలం లోని భక్తాల్లపుర%శీ%, ధర్మాపురం,



గాజుల మల్కాపురం, నూర్జహాన్ పేట్, గాజుల మల్కాపురం, న్యూ బంజారాహిల్స్, ఏళ్ళప్పకుంట, చిన్న సీతారాం పురం తండా పెద్దా సీతారాం పురం తండా, చిన్న గ్యారకుంట, పెద్ద గ్యారకుంటా, జల్మాల కుంట, చెట్లా ముకుందపురం గ్రామాల రైతులు నీటి పారుదల సౌకర్యం లేక పంట ఎండి పోయి తీవ్రంగా నష్ట పోయారు అన్నారు...ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఎండి పోయిన పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన, సర్వే చేసి రైతులను ఆదుకోవాలని, ఎకరాకు 30 వేలు ఇవ్వాలని, పంట భీమా సౌకర్యం కల్పించాలని, శ్రీరామ్ సాగర్ ఆయకట్టు కింద లష్కర్, సుపర్ వైజర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రత్యేక ఇంజనీరింగ్ అధికారులని నియమించాలని, నీటి విడుదల విషయము లో ముందుస్తు సమాచారం రైతులకు ఇవ్వాలని నీటి వారబంధును పగడి బందీగా నిర్వహించాలని, నెమ్మాది డిమాండ్ చేశారు. లేకుంటే నష్ట పోయిన రైతాంగం తోటి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రైతులు ధారావత్ నగేష్, వీరన్న, బండి శ్రీనివాస్ రెడ్డి, ధరావత్ లక్ష్మీ , ధారవత్ భీమ్లా, సైదులు, చాక్రియా, దస్రు నాయక్, నాగు, చందర్, ఉప్పుల రాం రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# కొండపాక 108 వాహనన్ని తనిఖీ చేసిన

**-జిల్లా కోఆర్డినేటర్ హరి రామకృష్ణ**



**అక్షర విజేత కొండపాక**

కొండపాక మండలం లో సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా కోఆర్డినేటర్ హరి రామకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. వివిధ రకాల సంఘటనల్లో అందించే ప్రాథమిక చికిత్స పై అంబులెన్సు లో వుండే పరికరాలు అవి ఏ సమయంలో బాధితులకు ఊపయోగిస్తారని మెడికల్ టెక్నీషియన్ మహేందర్ ను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రాథమిక చికిత్స అందించే సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని చెప్పారు. జిల్లాలోనే అత్యుత్తమ సేవలు అందిస్తున్న కొండపాక సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ ఉన్నారు.

# కామాక్షి కోళ్ల వర్తకుల సంక్షేమ సంఘం ఖమ్మం పట్టణం చికెన్ సెంటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ





**అక్షర విజేత ఖమ్మం :**

ఈరోజు చర్చి కాంపౌండ్ లో ఫంక్షన్ హాల్ లో కామాక్షి కోళ్ల వర్తక సంక్షేమ సంఘం పట్టణ చికెన్ సెంటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పారా సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్.. కార్యాలయంలో.... జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ మరియు ఖమ్మం చికెన్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తారు

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేను రెండు రోజులకు ఒకసారి చికెన్ తింటున్న చికెన్ని 45 డిగ్రీల ఎక్కువ వేడిలో ఉడికించి తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది అని అన్నారు చికెన్ తినడం వల్ల రైతులు మరియు వ్యాపారం జరుగుతది అన్నారు కామాక్షి కోళ్ల వర్తక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారా సత్యనారాయణ : గత 40 సంవత్సరాలుగా బర్డఫ్లూ గా వస్తుందని దాన్ని కొక్కిర రోగం అంటారు 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వచ్చినప్పుడు కూడా చికెన్ మేల నిర్వహించి ప్రజల్లో చికెన్ తినడం అవగాహన కల్పించారు అలాగే మేము కూడా పదివేల మందికి చికెన్ పకోడీ చికెన్ ఫ్రై రెండు గుడ్లు సర్దార్ పటేల్ స్టేడియంలో కానీ పెవిలియన్ గ్రౌండ్లో ఖమ్మం నగరం పట్టణంలో స్టాల్స్ ఏర్పాటు చేస్తాము అసోసియేషన్ అధ్యక్షులు పారా సత్యనారాయణ తెలిపారు క్యాలెండర్ ఆవిష్కరణలో సంఘ సభ్యులు పాల్గొన్నారు కార్యదర్శి ఎస్కే ఇబ్రహీం, వైస్ ప్రెసిడెంట్ కే శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ టి శ్రీనివాసరావు కోశాధికారి వి రాము జాయింట్ సెక్రెటరీ జనార్దన్ రావు జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ నబి, గౌరవ సలహాదారులు ఎస్కే జానీ మియా, ఈసీ నంబర్ ఎస్ కే షకీల్ ఆకుల మధుపాల్ రెడ్డి యుగంధర్ రెడ్డి ముత్తలపాటి రాము బి సత్యనారాయణ హనుమంతరావు కల్వకుంట్ల వాసు మధు నరేష్ శ్రీనివాస్ బాబ్జి మధు ఎస్కే మున్నా ఆర్ హరి శేషగిరిరావు వీరభద్రరావు ఎస్.కె యాసిన్ సిహెచ్ సాంబశివరావు రాధాకృష్ణ ఎస్కే కాజా ప్రవీణ్ కుమార్ అమ్మ రమేష్ స్నేహ కృష్ణ ఎస్వీఎస్ అశోక్ ఎస్.కె ఇబ్రహీం ఎస్కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చొరవతో పెబ్బేరుకు 30 పడకల హాస్పిటల్ మంజూరు



**అక్షర విజేత పెబ్బేర్**

పెబ్బేరు మండల ప్రజల తరుపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణంలో ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడు చేయాలని గత ప్రభుత్వ మంత్రులను,జిల్లా అధికారులను మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ ఎన్నోసార్లు వినతి పత్రాలను అందజేసిన పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తర్వాత వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి 44వ,జాతీయ రహదారినీ ఆనుకుని ఉన్న పెబ్బేరు పట్టణంలోని ఆసుపత్రికి అత్యవసర సేవల అవసరం ఎక్కువగా ఉంటుందని దాంతో పాటు పెబ్బేరు పట్టణంలోని 25 వేల జనాభా పెబ్బేరు మండలంలోని 25 నుంచి 30 వేల జనాభాకు ఈ ఆరోగ్య కేంద్రం నుంచే వైద్య సేవలు అందించాల్సి ఉంటుందని పెరుగుతున్న జనాభాను జాతీయ రహదారిని దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని పెబ్బేరు పట్టణ ప్రజల తరఫున కోరారు.వనపర్తి ఎమ్మెల్యే ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్

## ఎడ్ల ప్రభతో వెల్వడం బాలకోటేశ్వర స్వామి శివరాత్రికి బయలుదేరిన వెంకటరెడ్డి

### -స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామానికి చెందిన వేమి రెడ్డి వెంకటరెడ్డి (ఎన్నారై) శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా వెల్వడం లోని బాల కోటేశ్వర స్వామి తిరుణాల మహోత్సవానికి ఎడ్ల ప్రభ కట్టించి స్వామివారికి ఆవులు వాటితో పాటు ఆది దంపతులకు పట్టు వస్త్రములను ఆనవాయితీగావస్తున్న ఆచారాన్ని పాటిస్తూ ప్రదర్శనగా వెళ్లి స్వామివారి మొక్కలు బుధవారం చెల్లించుకున్నారు. వెంకటరెడ్డి తల్లి సొంత గ్రామాన వెల్లడం తిరునాళ్ల మహోత్సవానికి ఆచార సాంప్రదాయాలను అనుసరించి ఎడ్ల బండిపై వెళ్లినట్లు ఆయన తెలిపారు. తిరుణాల మహోత్సవానికి ఎడ్లప్రభలతో ఎనకట తరంవారు మహా ప్రదర్శనగా బయలుదేరేవారని అదే సాంప్రదాయాన్ని నేటికి కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎద్దుల ప్రదర్శన ఆసక్తిగా భక్తులు తిలకించారు. తెలుగుదనం ఉట్టిపడేలా తెలుగు సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎడ్ల బండితో తిరునాళ్లకు వచ్చిన భక్తులు ఫోటోలు సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రం మరియు గ్రామాలలో శివరాత్రి సందర్భంగా బుధవారం శివనామ స్మరణతో శివాలయాలు మారు మ్రోగాయి ఉదయం నుంచే భక్తి శ్రద్ధలతో భక్తులు బోలా శంకరుడు శివుని దర్శించుకుని పవిత్ర మనసుతో మొక్కులు చెల్లించుకున్నారు.మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 9.45 ని.లకు పార్వతి పరమేశ్వర స్వామి వార్ల కళ్యాణం ఆలయ అర్చకులు శ్రీ వడ్లకొండ కృష్ణకాంత్ చే వైభవంగా భక్తుల సమక్షంలో జరిపించారు. ఆలయ కమిటీలు శివరాత్రి సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో పూల మాలలతో ఎంతో సుందరంగా అలంకరించి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.



## హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తేవడానికి





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

ఉద్దేశించిన మెట్రో రైల్ ఫేజ్‌కు అనుమతించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-%××% కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన 5 కారిడార్లను ప్రతిపాదించామని వివరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ముఖ్యమంత్రి, నరేంద్ర మోదీ ని వారి నివాసంలో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి ని కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్‌ఆర్‌ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రి కి తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని, రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని కోరారు. తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని సమాంతరంగా రైలు మార్గం మంజూరు కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని, సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని కోరారు.

## జాతరకు ఊరు రమ్మంటుంది వల్లాపురం

### -గాలి గోపి, చైర్మన్ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం.

**అక్షర విజేత ముదిగొండ:**

ఇలాంటి వేడుకలు ఆధ్యాత్మిక కార్యక్రమాలే కావచ్చు నమ్మకాలు, మూఢ నమ్మకాలు.. దేవుడి మీద భక్తి ఉండొచ్చు..లేదంటే నామమాత్రంగా ఉండొచ్చు. కానీ ఇలాంటి జాతరలు మాత్రం ప్రతి ఊరిలోనూ జరగాల్సిందే. ఆ ఊరిని ఏకం చేసేందుకు, ఏకతాటి మీద నిలబెట్టేందుకు దోహదపడే సామూహిక కార్యక్రమాలివి. దాదాపు ప్రతి పల్లెలోనూ ఏదో ఒక జాతర లేదంటే అందరూ కలిసి నిర్వహించుకునే ఓ వేడుక ఉంటుంది. కనీసం పక్క ఊరి జాతరైనా ఉంటుంది. అందుకే మా ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లాపురం గ్రామం ప్రత్యేకమే. మా ఊరు గురించి ప్రస్తావిస్తున్నానంటే ప్రతి పల్లె కూడా ఇలాంటిదే. ఎప్పుడో ఉపాధి కోసం పట్నం బాట పట్టినా, ఉద్యోగాల కోసం విదేశాలకు పరుగు పెట్టినా ఊరును గుర్తు చేసుకోవాలంటే ఏదో ఒక వేడుక అంశంగా నిలుస్తుంది. అందుకే మా ఊరు మంచితనం గురించి చెప్తున్నాను.

**-కలుపుగోలు-**

మా ఊరిలో జాతర అంటే కులాలకతీతంగా జరిగేది. ఎక్కడా ఆ తేడానే కనిపించదు.. అందరూ ఏకమైతేనే, అందరూ ఉంటేనే ఆ వేడుక పూర్తవుతుంది. ప్రతి కులం అవసరం ఆ జాతరకు ఉంటుంది. ఏ ఒక్కరూ లేకపోయినా వెలితే. నా చిన్నతనం నుంచి చూస్తూనే ఉన్నాను. జాతర ఎప్పుడొస్తుందా? అని ఎదురుచూసే రోజులవి. స్నేహితులను కలుసుకోవచ్చు. అన్ని కుటుంబాల సంతోషాన్ని, దు:ఖాన్ని పంచుకునేందుకు ఉపయోగపడే సరైన సమయమదే. ఇప్పటికీ అంతే.. జాతర పేరుతోనైనా ఊరికి వెళ్లొచ్చునన్న ఆశ. ఈ సారి కూడా అలా కొందరు మిత్రులు ఆహ్వానించగానే గుర్తుకొచ్చాయి. అప్పటికీ ఇప్పటికీ ఏం తేడా లేదు. ప్రతి ఒక్కరూ కలుపుగోలుతనంతో ఉంటారు. ఎందుకో ఏమో గానీ.. అప్పుడైనా, ఇప్పుడైనా కులం పట్టింపు లేకుండానే వరుసలు పెట్టి పిలుచుకోవడం ఆనవాయితీ. అదే కదా ఊరి స్వభావం. మా ఇంటికి దగ్గరగా ఉండే ముస్లిం కుటుంబాన్ని కూడా మేం ఇప్పటికీ వరుసలతోనే క్షేమ సమాచారాన్ని అడుగుతాం. ఏ రోజు కులాల మధ్య గొడవలు చోటు చేసుకున్న సందర్భాలు లేవు. అలాగే కలకాలం కొనసాగాలని కోరుకుందాం.

**-లోకల్ మేడ్**




ఇప్పుడంటే స్వీట్ షాప్స్‌కి వెళ్లి కొనుక్కుంటున్నాం కానీ మా ఊరి జాతరలో అప్పటికప్పుడే తయారు చేసే స్వీట్లు ఉంటాయి. ఐతే ఇవి లోకల్ మేడ్. తెలిసిన వాళ్లే అమ్మితే కొనేవాళ్లం. గాజులు, బొమ్మల షాపులు.. ఇలా ఒక్కటేమిటి? ప్రతి షాపు యజమాని సొంత మనుషుల లెక్కనే. కొందరు పక్క ఊరి వారైతే.. ఇంకొందరు ఎక్కడి నుంచో వచ్చిన వాళ్లే. కానీ ప్రతి సంవత్సరం ఒకే చోట షాపు పెడుతుండడంతో అందరికీ పరిచయమే. అంటే వ్యాపారంలో ఏఎస్జీ, ఎస్టీ, సీజీఎస్టీలు లేకుండానే సాగాయి. ఇప్పుడంటే అన్నీ క్యూఆర్ కోడ్స్‌తోనే చెల్లింపులాయే. అంతా డిజిటల్ మనీతోనే లావాదేవీలాయే. ఏదేమైనా జాతరలో పెట్టే ప్రతి షాపుతోనూ అందరికీ అనుబంధం ఉండేది. ఇప్పుడూ ప్రతి పల్లె జాతరలో కొనసాగుతుండడం వెనుక స్వచ్ఛమైన మనుసులే కారణం. లేదంటే క్వాలిటీ, బ్రాండెడ్ అంటూ షోరూముల్లో కొనుగోలు చేసే రోజుల్లోనూ ఆ చిన్న దుకాణాలు మనుగడ సాగించడం వెనుక జాతర మహత్తు తప్పకుండా ఉంది. ఆ జాతరే లేకుంటే ఎన్ని కుటుంబాలకు ఇబ్బంది కలిగేదో కదా! అందుకే ప్రతి జాతర వర్ధిల్లాలి. మీరు కూడా నాతో ఏకీభవిస్తారనుకుంటున్నాను. ఐతే ఏ కుటుంబమైనా ఆ చిన్న షాపుతోనే కాలం వెళ్లదీయాలన్నది నా అభిమతం కాదు. కానీ గడిచినంత కాలం ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఉండాలంటే తప్పదనేది నా అభిప్రాయం

**-వేడుకంటే సంతోషమే-**

మా ఖమ్మం జిల్లాలో వందల జాతరలు ఉన్నాయి. ఆ ఊరి గుడిలో దేవుడు, చరిత్రను బట్టి ఏదో ఒక సందర్భంగా





సంవత్సరానికి ఒక్క సారైనా ఊరంతా ఒక్కటవడం మాత్రం పక్కాగా జరుగుతుంది. చిన్న చిన్న బేధాభిప్రాయాలు సహజం. కానీ వల్లాపురం జాతరను గట్టెక్కించడంలో మాత్రం ఏకాభిప్రాయ నెలకొంటుంది. ఎన్ని రాజకీయ విభేదాలు ఉన్నా, ఎన్ని కక్షలు, కార్పణ్యాలు ఉన్నా జాతర రోజు మాత్రం హాజరు కావాల్సిందే. ఎన్నికలు, పార్టీలు.. ఎవరి అభిప్రాయం వారిదే. కానీ గ్రామాల్లో ఏకాభిప్రాయంతో నిర్వహించే వేడుక ఈ జాతర్లు మాత్రమే. వేగంగా మారుతున్న కాలంలోనూ, ఉపాధి కోసం ఉరుకులు, పరుగులు పెడుతున్న తరుణంలోనూ ఊరిని ఏకం చేయాలంటే జాతర రావాల్సిందే. ఈ జాతర్లు ప్రతి పల్లెలోనూ కలకలం వర్ధిల్లాలి.. వందేండ్లయినా.. తరాలు మారుతున్నా మనుషులను ఏకం చేసే దేవుడు పూజలు అందుకోవాల్సిందే. అందు కే ఎక్కడ స్థిరపడినా వీలు చూసుకొని మీ ఊరికి వెళ్లడానికి ప్రయత్నించండి.

## జామే మజీద్ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ చైర్మన్ ఒబెదుల కోత్వాల్

**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగండ్ల మండల కల్వరాల్ల గ్రామంలో ముస్లిం మైనారిటీ నాయకులు నూతన మస్జిద్ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కర్ని ఆహ్వానించిన కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు, కల్వరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన జామే మజీద్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ చైర్మన్ ఒబెదుల కోత్వాల్, హాజరవుతారని మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి సర్దార్, ఎండి జావిద్, తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ అధ్యక్షులు ఎండి సర్దార్, ఎండి జావిద్, మాట్లాడుతూ జామే మజీదు ప్రారంభోత్సవానికి జిల్లాలో ముస్లిం మైనారిటీ మత పెద్దలు అలాగే మండల పరిధిలో ఆయా గ్రామాల ముస్లిం మైనారిటీ నాయకులు ఆయా పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. జామే మజీద్ ప్రారంభోత్సవానికి మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్కరిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ముస్లిం మైనార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొంటారు.



# చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటిఏ ?2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025లో టాప్ సీడ్ పరాజయం





**అక్షర విజేత ఖమ్మం టౌన్**

చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటిఏ ?2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025లో ఉత్కంఠభరితమైన పోటీలు కొనసాగుతున్నాయి. టోర్నమెంట్‌లో ప్రధాన అప్‌సెట్ చోటుచేసుకుంది, టాప్ సీడ్ ఉదిత్ కంబోజ్ (హర్యానా) క్వార్టర్‌ఫైనల్స్‌లో పరాజయం పాలయ్యారు.

**సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్స్‌లో టాప్ సీడ్ నిష్క్రమణ**

ఆశ్చర్యకరమైన పరిణామంలో, అథర్వ శర్మ (మహారాష్ట్ర) నంబర్ 1 సీడ్ ఉదిత్ కంబోజ్ (హర్యానా)ను కఠినమైన మూడు సెట్ల పోరులో 7-6(5), 1-6, 6-3తో ఓడించారు. శర్మ యొక్క ధైర్యం మరియు అగ్రెసివ్ బేస్‌లైన్ ఆట రెండవ సెట్‌లో వెనుకబడినప్పటికీ విజయం సాధించేందుకు సహాయపడ్డాయి, టోర్నమెంట్ డ్రాలో మార్పులు తీసుకువచ్చింది. ఇంతలో, తెలంగాణకు చెందిన తీర్థ శశాంక్ మాచెర్ల (4) సింగిల్స్‌లో తన ప్రయాణం దురదృష్టవశాత్తూ ముగిసింది, కుడి మణికట్టులో ఇన్‌ఫ్లమేటరీ గ్యాంగ్లియన్ కారణంగా ఢిల్లీకి చెందిన రిక్కీ చౌధరీతో 4-0తో వెనుకబడిన సమయంలో రిటైర్ అయ్యారు. వైద్య సహాయం పొందినప్పటికీ, మాచెర్ల ఆటను కొనసాగించలేకపోయారు, ఇది ఆయన సింగిల్స్ ప్రయాణానికి నిరాశాజనక ముగింపు.

**పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్ ఫలితాలు:**

అథర్వ శర్మ (మహారాష్ట్ర) ఉదిత్ కంబోజ్ (హర్యానా)పై విజయం సాధించారు %-% 7-6(5), 1-6, 6-3 (టాప్ సీడ్ అప్‌సెట్)

రిక్కీ చౌధరీ (ఢిల్లీ) తీర్థ శశాంక్ మాచెర్ల (తెలంగాణ)పై విజయం సాధించారు %-% 4-0 రిటైర్డ్

సందేశ్ డి కురాలే (మహారాష్ట్ర) జతిన్ నైన్ (హర్యానా)పై విజయం సాధించారు %- 6-1, 6-1

ఓగెస్ తేజో జయ ప్రకాష్ (తమిళనాడు) వంశ్ బిష్ట్ (ఢిల్లీ)పై విజయం సాధించారు %- 6-0, 6-1

**పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్ ఫలితాలు:**

ఓగెస్ తేజో జయ ప్రకాష్ (తమిళనాడు) %డ% ఉదిత్ కంబోజ్ (హర్యానా) దీపక్ ఎ (కర్ణాటక) %డ% రక్షక్ తరుణ్ వి (తమిళనాడు)పై విజయం సాధించారు %- 6-4, 7-5

వంశ్ బిష్ట్ (ఢిల్లీ) దేబాసిస్ సాహూ (ఒడిశా) రిక్కీ చౌధరీ (ఢిల్లీ) %డ% జతిన్ నైన్ (హర్యానా)పై విజయం సాధించారు %- 7-5, 6-7(4), ళ10-3రిఆదిత్య వర్ధన్ దుద్దపూడి %డ% నైషిక్ రెడ్డి గనగామ (తెలంగాణ) సార్థక్ గులాటి (పంజాబ్) %డ% సందేశ్ డి కురాలే (మహారాష్ట్ర)పై విజయం సాధించారు %- 6-3, 4-6, ళ10-6రి తీర్థ శశాంక్ మాచెర్ల (తెలంగాణ) %డ% అథర్వ శర్మ (మహారాష్ట్ర) యశ్వంత్ గుండ్ల పల్లె (ఆంధ్రప్రదేశ్) %డ% దేవహర్షిత్ నీలం (తెలంగాణ)పై విజయం సాధించారు %- 6-0, 6-1

# సైనిక పూరి పాత శివాలయంలో మార్మోగిన శివ నామం







**- మాజీ కౌన్సిలర్ 27 వార్డు బైరు దుర్గయ్య**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

మహాశివరాత్రి సందర్భంగా సూర్యాపేటలో పాత శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో శివాలయంలో విద్యుత్ కాంతులతో భక్తులకు శివాలయం దర్శనమిచ్చింది శివాలయం దగ్గర ఏర్పాటుచేసిన నీటి కొలనులో భక్తులు భక్తిశ్రద్ధలతో స్నానము ఆచరించి అత్యంత భక్తి శ్రద్ధలతో శివుని దర్శించుకుని పవిత్ర మనసుతో తమ ముక్కుల్ని చెల్లించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి అని ఆ దేవుని దర్శించుకుని మొక్కులను చెల్లించుకుంటే ప్రతి ఒక్కరికి కోరిన మొక్కులు తీరుస్తాడని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బైరు దుర్గయ్య బైరు పద్మ రాపర్తి సతీష్ రాపర్తి నవ్య బోలే సైదులు బోలే రేవతి శివనామ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శివనామస్మరణతో మర్మోగిన నందివనపర్తి.







**-నందీశ్వర ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**

**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కీసర తర్వాత ప్రసిద్ధిగాంచిన నందీశ్వర దేవాలయం.**

**-భక్తుల రద్దీతో నందీశ్వర ఆలయం.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మహాశివరాత్రి సందర్భంగా నందీశ్వర ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నందీశ్వర ఆలయాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మహాశివరాత్రి సందర్భంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. భక్తుల శివనామ స్మరణతో నంది వనపర్తి గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కీసర తర్వాత అత్యంత ప్రాముఖ్యత కలిగిన నందీశ్వర ఆలయం దర్శించడం ఎంతో ఆనందంగా ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, ముత్యాల రాజశేఖరరావు, రామకృష్ణ, నంది వనపర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాలలో నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**-శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు**




**అక్షర విజేత కొండపాక**

కొండపాక మండలం లోని పలు గ్రామాల శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శివనామస్మరణతో దేవాలయాలన్నీ మారుమోగాయి. మర్పడగ విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల రెండో రోజు బుధవారం ఉదయం నుంచి అభిషేకాల కోసం భక్తులు బారులు తీరారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరనాథ్ శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకుఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.



## శివ నామస్మరణతో మారుమోగిన శివాలయాలు



**అక్షర విజేత కొండపాక**

దుద్దెడ స్వయంభు శంభు దేవాలయంలో భక్తులు బారులు

దిరి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు చేశారు శివాలయంలో శివ నామస్వరముతో మారుమోగిన శంభు దేవాలయం మరియు కొండపాక మండలంలోని

రుద్రేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ట్రస్ట్ కార్యదర్శి మరుమాముల వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఉదయం నుంచే భక్తులు బారులు తీరి రుద్రేశ్వరునికి అభిషేకం చేశారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో రుద్రేశ్వరాల ట్రస్ట్ చైర్మన్ అనంతల శ్యామ్ మోహన్,ట్రస్ట్ ప్రతినిధులు రేణికింది బాలయ్య,కనకరాములు తదితరులు పాల్గొన్నారు. కొండపాక శివారులో గల అష్టాదశ శక్తిపీఠ దేవాలయంలో శివరాత్రి వేడుకలు జరిగా అలాగే మండలంలోని దేవాలయంలో, వెలికట్ట, సిరిసినగండ్ల , బందారం గ్రామాల శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు.



# ఘనంగా మహాశివరాత్రి జాతర

## -భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రానీయ్యట్లేదు
## -అన్నిశాఖల సమన్వయంతో పనిచేస్తున్నాం..
## -ఆలయ కమిటీ, అధికారుల చొరవ అభినందనీయం
## -దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ



**అక్షర విజేత పటాన్చెరువు**

ఐదు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ తెలిపారు. బుధవారం బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో జరుగుతున్న జాతరను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ శివరాత్రి జాతరకు ఒక్క సంగారెడ్డి జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్ మహానగరంతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారన్నారు. బీరంగూడ జాతరకు తరలివస్తున్న భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. దర్శనమనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందిస్తున్నామని చెప్పారు. ఈ మహా జాతరకు 6 లక్షల నుంచి 7 లక్షల వరకు భక్తజనం తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేశామని వివరించారు. భక్తులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తాగునీటిని అందించడంతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు తగిన విధంగా ఏర్పాట్లు చేయడంలో ఆలయ కమిటీతో పాటు అధికారులను చొరవ అభినందనీయమని అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ చెప్పుకొచ్చారు. జాతర ఏర్పాట్లలో అన్నిశాఖలు సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు.







# ఓం నమ: శివాయ నామస్మరణతో మారుమోగిన పిల్లలమర్రి శివాలయాలు









## -భక్తుల రద్దీతో కిటకిటలాడిన దేవాలయాలు
## -అభిషేకాలు , ప్రత్యేక పూజలతో తరించిన భక్త జనం
## -పిల్లలమర్రి దేవాలయాలను సందర్శించిన ప్రముఖులు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

హిందువులు పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఎక్కువ సంఖ్యలో నిర్వహించుకునే పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. శివరాత్రి రోజున శివున్ని పూజిస్తే విశేష పుణ్యఫలాలు అందుతాయని పురాణాలు చెప్తున్నాయి. పరమశివుడు లింగరూపంలో ఉద్భవించిన శివరాత్రి వేడుకలకు దాదాపు అన్ని గ్రామాల్లో చిన్న, పెద్ద దేవాలయాల్లో శివ పార్వతుల కళ్యాణం నిర్వహించి జాగరణ చేయడం ఆనవాయితీ. జిల్లాలో ప్రసిద్ధి చెందిన చారిత్రక దేవాలయాలైన పిల్లలమర్రి శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున మూడు గంటలనుండే ప్రారంభమైన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మహాదేవ నామేశ్వర స్వామి, త్రికూటాలయాలలో సామూహిక అభిషేకాలు నిర్వహించారు.

**పోటెత్తిన భక్తజనం**

హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో భక్తులు పులకించిపోయారు. అభిషేకాలు, పూజలు చేసి దీక్షలు చేశారు. ఏటేటా పెరుగుతున్న భక్తుల రద్దీతో క్యూలైన్లలో బారులు తీరారు.

**శివాలయాలను సందర్శించిన ప్రముఖులు**

లిమాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి సునీత దంపతులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దంపతులు, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లావణ్య దంపతులు సందర్శించి పూజలు చేశారు. లి

**రాత్రి జరగనున్న కళ్యాణం**

మహా శివరాత్రి పర్వదినాన రాత్రి 12 గంటలనుండి శివపార్వతుల కళ్యాణం జరగనుంది. ముందుగా ఎరకేశ్వర స్వామి దేవాలయం లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉపవాసం, జాగరణ ఉండే భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరానున్నారు.

**పోలీసుల బందోబస్తు భేష్**

పిల్లలమర్రి శివాలయాలకు ఏటేటా పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సూర్యాపేట డిఎస్పీ మంగళవారం సందర్శించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి పలు సూచనలు చేశారు. సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ ఆధ్వర్యంలో బుదవారం తెల్లవారు జామునుండే బందోబస్తు చేపట్టారు. గతంతో పోలిస్తే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

## మహాశివరాత్రి పర్వదినం శ్రీ కాళహాస్తిలో
# జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో
## -మాజీ ఫ్లోర్ లీడర్ అక్కినేని శ్రీనివాస్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

మహాశివరాత్రి శ్రీ కాళహాస్తిలో బ్రహ్మాద్వాలలో సపరీహార సమేతగా పాలోనిజ్జన ప్రశ్నించగా సహిత శ్రీ కాళహాస్తిలో దర్శించుకొని ప్రత్యేక పూజలు కాంతులతో భక్తులకు శివాలయం దర్శనమిచ్చింది శివాలయం దగ్గర ఏర్పాటుచేసిన నీటి కొలనులో భక్తులు భక్తిశ్రద్ధలతో స్నానము ఆచరించి అత్యంత భక్తి శ్రద్ధలతో శివుని దర్శించుకుని పవిత్ర మనసుతో తమ ముక్కుల్ని చెల్లించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి అని ఆ దేవుని దర్శించుకుని మొక్కులను చెల్లించుకుంటే ప్రతి ఒక్కరికి కోరిన మొక్కులు తీరుస్తాడని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కక్కినేని శ్రీనివాస్ శివనామ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# యువకుడు అదృశ్యం

**అక్షర విజేత వీపనగండ్ల:**



వీపనగండ్ల గ్రామానికి చెందిన మేస్త్రి స్వాములు, గంగమ్మ దంపతుల ప్రథమ కుమారుడు వీరస్వామి వయసు 35 సంవత్సరాలు అదృశ్యమైనట్లుగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై కె. రాణి తెలిపారు. తల్లిదండ్రుల వివరాల ప్రకారం ఈనెల 23 వ తారీఖున స్థానిక శివ స్వాముల వెంట శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన వెళ్తున్నానని చెప్పినట్లు తెలిపారు. కాలినడకతో శ్రీశైలానికి నేను రాలేనని తిరుగు ప్రయాణంతో గ్రామానికి వెళ్తానని శివ స్వాముల కు తెలిపి తిరుగు ప్రయాణం అయినట్లుగా సమాచారం ఉందని తెలిపారు. కానీ ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు, సోదరులు ఎంత వెతికినా ఆచూకి లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై కే. రాణి తెలిపారు.

# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి రావాలని రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు.

## -మంచాల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు
## - కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.లి

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



మంచాల మండలం యాదాద్రి భువనగిరి జిల్లా సరిహద్దు సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ హజ్రత్ గాలిప్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంత్రి కావాలని కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో దట్టి కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలి అంటే అది మన ప్రియతమా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికే సాధ్యం అవుతుంది అన్నారు. హైదారాబాద్ నగరానికి కుత వేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇప్పటి వరకు అభివృద్ధి చెందక పోవటం సిగ్గు చేటు అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి వస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తి స్తాయిలో అభివృద్ధి చెందుతుంది అన్నారు. మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాం ప్రజల మనిషి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా, మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి.రహీం షరీఫ్, సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైకని నరేందర్ యాదవ్, మైనార్టీ నాయకుడు యండి.ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.